


జాతీయ **వార్త**

తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ **వార్త** తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ **వార్త** తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 1-1-2025 | ఎడిటర్: చౌదరి ప్రమోద్ కుమార్ | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 206 పేజీలు: 4 వెల : రూ.7

# హ్యాపీ న్యూ ఇయర్

- 2025కు స్వాగతం.. 2024కు బైబై
- కుర్రకారులతో పల్లె, పట్టణం సందడి
- స్వీట్ షాపులు, బిర్యానీ సెంటర్లు కిటకిట
- పువ్వులు, బొకే దుకాణాలు కళకళ
- ఇళ్ల ముందు రంగవల్లులు
- దేవాలయాల్లో పూజలు.. చర్చిల్లో ప్రార్థనలు





**శ్రీకాకుళం, డిసెంబర్ 31 (వార్త):** నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ శ్రీకాకుళం జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు మంగళవారం సందడి చేశారు. 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూనే 2025 సంవత్సరానికి స్వాగతం పలికారు. మంగళవారం అర్ధరాత్రి 12 గంటలకు బాణసంచా కాలుస్తూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ నినాదాలు చేశారు. చిన్న పెద్దా తేడా లేకుండా నూతన సంవత్సర వేడుకలలో మునిగితేలారు. కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరికి శుభం జరగాలని ఆకాంక్షిస్తూ ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి పలు ఆలయాల్లో పూజలు, చర్చిల్లో ప్రార్థనలు చేశారు. కేకులు కట్ చేసేందుకు ఉత్సాహపడ్డారు. దీంతో స్వీట్ షాపులు కిటకిటలాడాయి. మిత్రులకు, సహచరులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు బొకేలు ఇచ్చేందుకు పూల దుకాణాలకు బారులుదీరారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అర్ధరాత్రి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు ఎక్కడికక్కడ బందోబస్తు నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో పోలీసుల నిఘా కనిపించింది.









## దుప్పట్లు పంపిణీ



మందస, డిసెంబరు 31(వార్త): మందస మండలంలోని హరిపురంలో లయన్స్ క్లబ్ కోస్టల్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. హరిపురం, మందస రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో చలికి ఇబ్బంది పడుతున్న అనాధలు, యాచకులకు దుప్పట్లను లయన్స్ క్లబ్ కోస్టల్ ప్రతినిధులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోస్టల్ అధ్యక్షుడు బైరిశెట్టి గున్నయ్య, సెక్రటరీ ఎరుకోల సత్యన్నారాయణమూర్తి, ట్రెజరర్ ఎం.లక్ష్మణరావు, మార్పు వెంకటేశం, జన్ని రాము, పుల్ల వాసు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# కార్గో విమానాశ్రయం మాకొద్దు

***రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి *కార్పొరేట్లకు పాలకులు దాసోహం**

***హరిపురంలో ప్రజాసంఘాలు రౌండ్ టేబల్ సమావేశం**



**మందస, డిసెంబరు 31(వార్త):** ఉద్దానంలో కార్గో విమానాశ్రయం నిర్మించవద్దని, జీడి, మామిడి, కొబ్బరి తదితర పంటలే ముద్దని ప్రజాసంఘాల నాయకులు అన్నారు. మందస మండలంలోని హరిపురంలో గల మార్పు గ్రంథాలయంలో రౌండ్ టేబల్ సమావేశం జరిగింది. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైతుల నిరసనలను పోరాటాలను. పాలకులు తక్షణమే గుర్తించి విమానాశ్రయ నిర్మాణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పౌర హక్కుల సంఘం, దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం, ప్రగతి శీల కార్మిక సంఘం, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్, అమరుల బంధుమిత్రుల సంఘం, రైతాంగ సంఘాలు, ప్రజాస్వామికవాదులు, బుద్ధిజీవుల నాయకులు పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పత్తిరి దానేష్ అధ్యక్షతన మాట్లాడారు. ముందుగా పత్తిరి దానేష్ మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి ఎయిర్పోర్ట్ మాకొద్దు, మేము పండించే పంటకు గిట్టుబాటు ధర కల్పించండని వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు కావాలంటూ రైతుల నిరసనలను ప్రభుత్వాలు పరిగణలో తీసుకోవాలన్నారు. కొద్దిమంది ప్రయోజనాలకే రైతుల భూముల అప్పజెప్పటం సరి కాదని, అభివృద్ధి అని చెబుతున్న పాలకుల వద్ద ఏమి నమూనా ఉన్నదో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత పాలకులకు ఉన్నదన్నారు. కార్పొరేట్ ప్రయోజనాలను ప్రజల ప్రయోజనాలని అబద్ధపు ప్రచారం చేయటం సరికాదని అభిప్రాయపడ్డారు. టీచర్స్ డెమొక్రటిక్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షుడు కోత ధర్మారావు మాట్లాడుతూ విశాఖ నుండి ఇచ్ఛాపురం వరకు సముద్ర తీర ప్రాంతంలో నూతన కారిడార్ ఏర్పడుతుందని, ఆ క్రమంలో విధ్వంసకర పరిశ్రమలు వస్తాయన్నారు. దీంతో ప్రజలు జీవితాలు విధ్వంసం అవుతాయని, అభివృద్ధి పేరుతో ప్రజల భూములను కార్పోరేట్లకు పెట్టుబడిదారులకు అమ్మటానికి ప్రభుత్వాలు పూలుకున్నాయని ఆరోపించారు. దీనిలో భాగమే ఈ కార్గో ఎయిర్పోర్ట్ నిర్మాణమని, ప్రభుత్వం తక్షణమే నిర్మాణం నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం జిల్లా నాయకుడు సాలిన వీరాస్వామి మాట్లాడుతూ ఏళ్ల తరబడి వారసత్వంగా వస్తున్న మా జీడి తోటలను ఎట్టి పరిస్థితుల్లోనూ భూములు ఇవ్వమన్న రైతుల డిమాండ్ ను పాలకులు అర్థం చేసుకోవాలని కోరారు. ప్రగతిశీల కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పుచ్చ దుర్యోధన మాట్లాడుతూ ప్రజల కేంద్రంగా అభివృద్ధి ఉండాలని, కొద్దిమంది కార్పోరేట్ల ఆస్తులు పెంపకానికి రైతుల భూముల తీసుకొని అప్పగించడమంటే పాలకులు ఎవరి వైపో ప్రజల ఆలోచించాలని కోరారు. రైతుల డిమాండ్ ను పాలకులు అర్థం చేసుకొని, ప్రజల వైపు నిలబడాలని డిమాండ్ చేశారు. అమరుల బంధుమిత్రుల సంఘం జిల్లా నాయకుడు జోగి కోదండరావు, త్రిలోచన మాట్లాడుతూ తీరప్రాంతం వెంబడి వేలాది మత్స్యకార కుటుంబాలు జీవిస్తున్నాయని, కారిడార్ మూలంగా వాళ్ల బ్రతుకులు విధ్వంసానికి గురవుతాయని, తక్షణమే ఎయిర్పోర్ట్ నిర్మాణం నిలుపుదల చేయాలని ప్రభుత్వాలను కోరారు. సీపీఐ ఎంఎల్ నాయకుడు కోనేరు రమేష్ మాట్లాడుతూ విమానాశ్రయం వద్దని అంటున్న రైతుల డిమాండ్లను పరిగణలో తీసుకొని, ప్రజలు కేంద్రంగా అభివృద్ధి వైపు పాలకులు అడుగులు వేయాలని డిమాండ్ చేస్తూ వెంటనే ఆ ఆలోచనను వెనుక్కు తీసుకోవాలన్నారు. రైతాంగ సాధన కమిటీ బాధ్యుడు చలపతిరావు, దాసరి శ్రీరాములు, బొడ్డు సింహాద్రి మాట్లాడుతూ వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న రైతులను వాళ్ళ బ్రతుకులను నాశనానికి పూనుకోవటం పాలకులకు ప్రభుత్వాలకు తగదని, తక్షణమే పాలకులు ఎయిర్పోర్ట్ నిర్మాణాన్ని ఆపివేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మహేంద్ర రైతు సంఘం నుండి హేమారావుచౌదరి మాట్లాడుతూ రైతుల మధ్యన భిన్న అభిప్రాయాలు సృష్టించి రైతుల ఐక్యతను దెబ్బతీసి, తమ లక్ష్యాలను చేరుకోవాలని పాలకుల వక్ర బుద్ధులను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బాధిత రైతులైన సర్పంచ్ లోకనాథం, అప్పారావు తదితర రైతులు మాట్లాడుతూ మా కుటుంబాల జీవితాలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నాయని, బ్రతుకులపై అభివృద్ధి పేరిట దాడి చేయటం పాలకులకు సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. భూమిని కోల్పోతే కుటుంబాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటివరకు బాధిత రైతులు కుటుంబాలు ఏకమై నిర్మాణాన్ని అడ్డుకుంటామని, ఉద్యమానికి అన్ని శ్రేణుల ప్రజలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రజాసంఘాల నాయకత్వంలో భవిష్యత్తు ప్రోగ్రాం కోసం చర్చిస్తూ త్వరలో ఎయిర్పోర్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాట ప్రణాళిక తయారు చేసుకొని ప్రజలను, రైతులను కలుపుకొని చట్టబద్ధ పోరాటాలకు సన్నిద్ధం అవుదామని సమావేశంలో నిర్ణయించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల బాధ్యులు పూర్ణచంద్రరావు, సోమనాథం, రామారావు, రామనాయుడు, తెప్పల ఢిల్లీ రావు, పోతనపల్లి వైకుంఠం, లక్ష్మణ్, కృష్ణ, లక్ష్మణ్, దుర్యోధన, గంగయ్య, దుర్యోధన, ఆనందు, మోహన రావు, నారాయణ మూర్తి, జోగారావు, గీత, తదితరులు పాల్గొన్నారు.



## జోగారావు అమరుడు

**మందస, డిసెంబరు 31(వార్త):** మందస పట్టణానికి చెందిన కొంకి జోగారావు అమరుడని మందస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, జాతీయ సేవాపథకం జిల్లా మాజీ కోఆర్డినేటర్ చింతాడ శరత్ బాబు అన్నారు. మందసలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ జూనియర్ లైన్ మేన్ గా పనిచేస్తున్న జోగారావు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారన్నారు. జోగారావు బ్రెయిన్ డెడ్ కావడంతో తల్లిదండ్రులు మల్లేశ్వరరావు, సావిత్రిలు అవయవదానం చేయడం ఆదర్శనీయమన్నారు. పుట్టెడు దుఃఖంలో కూడా నలుగురికి పునర్జన్మ ఇవ్వడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. కాలి బూడిదగా మారే శరీరంలో అవయవాలను దానం చేసి, మానవత్వం చూపి, సమాజానికి ఆదర్శంగా నిలిచారన్నారు. జోగారావు మరణించడం చాలా బాధాకరమని, వెనుకబడిన జిల్లాగా గుర్తింపు పొందిన శ్రీకాకుళంలోని మారుమూల ప్రాంతమైన మందసలో సభ్యసమాజానికి ఎంతో మంచి సందేశం ఇచ్చారన్నారు. జోగారావు తాను మరణిస్తూ.. కొందరిలో బతికే ఉన్నారన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ సంఘటనలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జోహార్ జోగారావు, అమర్ హే జోగారావు అంటూ నినాదాలు చేశారు.

## పేదల సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే



**వంగర డిసెంబరు 31 (వార్త):** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ మంత్రి, రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ అన్నారు. మండలంలోని బూరాడ సచివాలయంలో మంగళవారం జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒకవైపు సంక్షేమ పథకాలు అందజేస్తూ, మరోవైపు అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. రాజాం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు సంక్రాంతి లోగా పూర్తి చేయాలని కోరారు. ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కోండ్రు జగదీష్, కిమిడి అశోక్‌కుమార్, దూబ ధర్మారావు, గురవాన నారాయణరావు, రమేష్, పాలూరి రామినాయుడు, వావిలపల్లి నాగభూషణ్, శ్రీను, శంకర్, కడగల నాగరాజు, రమణ పాల్గొన్నారు.

## బియ్యపు గింజ సైజులో 2025 బంగారు లోగో



**పలాస, డిసెంబర్ 31(వార్త):** కాశీబుగ్గ గాంధీ నగర్‌కు చెందిన ప్రముఖ సూక్ష్మ శిల్పి, స్వర్ణరత్న బ్రహ్మర్షి కొత్తపల్లి రమేష్ ఆచారి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ 2025 బంగారపు లోగోను బియ్యం గింజంత సైజులో చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ లోగో తయారు చేయడానికి సుమారు ఐదు గంటల సమయం పట్టినట్లుగా తెలియజేశారు. పలుచటి బంగారపు రేకు పైన కేవలం 0.30 మిల్లీ గ్రాముల బంగారాన్ని ఉపయోగించి తయారు చేశారు. దీని ఎత్తు కేవలం అర సెంటి మీటరు వెడల్పు అర సెంటీమీటర్‌గా తెలియజేశారు.



## వైరు బ్యాగుల తయారీలో మూలిపాడు మహిళలు ముందంజ

**మందస, డిసెంబరు 31(వార్త):** గ్రామీణ ప్రాంతంలో బాధ్యత గల మహిళా సంఘాల సభ్యులు సంఘం ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు కోరారు. మందస మండలంలోని మూలిపాడులో మహిళలు తయారు చేస్తున్న వైర్ బ్యాగుల తయారీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కూర్మారావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను దుర్వినియోగ పరచవద్దని హితవు పలికారు. ఇంటి దగ్గర ఖాళీ సమయంలో ప్రైవేట్ స్కూలు పిల్లలకు, వివిధ రకాల పనులకు, ఆఫీసులకు వెళ్తున్న పెద్దలకు అవసరమైన క్యారేజీ బ్యాగులను తయారుచేసి లోకల్ మార్కెటింగ్ చేస్తూ, వచ్చిన ఆదాయంతో శతశాతం బ్యాంకు రుణాలను తీర్చుతున్నన్నట్లు ఆయన తెలిపారు. వైర్ బ్యాగుల తయారీలో మూలిపాడు మహిళలు ముందంజలో ఉన్నారని చెప్పారు. వారు తయారు చేస్తున్న వస్తువులకు కావలసిన రుణ సదుపాయంతో పాటు, ఆన్లైన్ మార్కెటింగ్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.వో.ఏ.తులసీబాయి తో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్ బాలకృష్ణ కూడా పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ




**మందస, డిసెంబరు 31(వార్త):** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ డైరీ, క్యాలండర్లను మందస మండలంలోని పలు పాఠశాలలో ఏపీటీఎఫ్ మందస మండల శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. 2025సంవత్సరంలో ఉపాధ్యాయ మిత్రులు ఏపీటీఎఫ్ ఇచ్చే ప్రతీ పిలుపును అందుకొని విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారానికి నడుంబిగించాలని ఏపీటీఎఫ్ నాయకులు కోరారు. రాబోయే ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. డైరీ, క్యాలండర్లను కొత్తపల్లిలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు ఎం.లక్ష్మణరావు, సొండిపూడిలో హెచ్ఎం ఎస్.సుందర్ సాల్మన్, సిరిపురంలో ఎన్.తారకేశ్వర రావు, కృష్ణపురంలో డి.వెంకటేశ్వరరావు, మందసలో జె.రవికుమార్, జిఆర్‌పురంలో ఎస్.ఎర్రంనాయుడు, బహడపల్లిలో ఎ.కృష్ణ మూర్తి, లోహరిబందలో పి.అరుణశ్రీ, అంబుగాంలో సీతమ్మ, భేతాళపురంలో ఉమామహేశ్వరరావు, కేజీబీవీలో ప్రిన్సిపాల్ చేతులు మీదుగా ఆవిష్కరింపజేశారు. కార్యక్రమం లో ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గవ్వ భీమారావు, మందస మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.కిరణ్ కుమార్, కె.సుందరరావు, కార్యవర్గ సభ్యులు కె.పాపారావు, ఎన్.కరుణాకర్, డి.చంద్ర శేఖర్, ఎన్.ఢిల్లేశ్వరరావు, అశోక్ కుమార్, ఎస్.మాధవరావు, బి. మురళీ మోహన్, డి.వైకుంఠరావు, డి.రామారావు, సుశాంత్ కుమార్ రౌలో, ఎస్.అప్పల రాజు, బి.రామారావు, బి.బైరాగి, డి. తాతారావు, పూర్ణచంద్ర, టి.ఉదయశ్రీ, పి.శ్యామలగౌరి, వేణుగోపాల్, ఎస్. ఢిల్లీ, ఎం.చిత్రసేను పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణ ఔదార్యం

**మందస, డిసెంబరు 31(వార్త):** మందస మండలంలోని సొండిపూడి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు నగిరి లక్ష్మీనారాయణ ఔదార్యం చూపారు. రిటైర్మెంట్ కాబడి 27సంవత్సరాలు కావస్తున్నప్పటికీ నేను సైతం అంటూ.. విద్యార్థులకు నైతిక విలువలు మెరుగుపరచాలని బోధించారు. పిల్లలకు ఏదో చెప్పలనే తపన, తెలుగు కథలు పట్ల విద్యార్థులలో ప్రేరణ కలిగించేందుకు ఆయన జెడ్.పి.హెచ్.ఎస్. సొ%శీ%డిపూడిలో విద్యార్థులకు నీతి కథలు చెప్తూ తన సేవలు అందిస్తున్నారు. అదే విధంగా పాఠశాల ఏం. డి.ఏం.స్టాఫ్ కు యూనిఫార్మ్, టెన్త్ క్లాస్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ పదివేల రూపాయలు నగదు బహుమతి అందిస్తూ ప్రోత్సాహం ఇచ్చారు.



## ఎస్సీ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వొద్దు

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 31 (వార్త):** కొలిగాంలో ఉన్న మండలో కులస్తులకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయవద్దని బీఆర్ అంబేడ్కర్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సల్ల దేవరాజు కోరారు. ఈ మేరకు తహసీల్దార్ వెంకటరావుకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కవిటి మండల అధ్యకుడు మద్దిలి కేశవరావు, పట్టణ అధ్యక్షుడు గువ్వడ దిలీప్, క్రియాశీలక సభ్యులు దుండంగి శ్రీను, బాగ తులసి పాల్గొన్నారు.





## జ్ఞాన భారతిలో నూతన వేడుకలు

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 31(వార్త):** జ్ఞాన భారతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సీఈవో కార్యదర్శి జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తరగతుల వారీగా విద్యార్థులు తీసుకొచ్చిన కేకులను జోహార్ ఖాన్ కట్ చేసి వేడుకల్లలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జోహార్ ఖాన్ మాట్లాడుతూ... నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగు నింపాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ఉపాధ్యాయులు, విద్యార్థులు కొత్త లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటి సాధనకు నిరంతరం పాటుపడాలని సూచించారు. క్రమశిక్షణతో కూడిన జీవన విధానంతో విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, పాఠశాల ప్రిన్సిపాల్ ఇందు భూషణ్ పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వితంతు పింఛను మంజూరు



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 31(వార్త):** పట్టణంలోని 23వ వార్డు బేళుపడా కాలనీకి చెందిన దండ భీమరావు నవంబర్ 29 న మరణించారు. మృతునికి వృద్ధాప్య పింఛను అందుతూ ఉండేది. మృతుని భార్య దండ లక్ష్మీకి మంగళవారం వితంతు పింఛను అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసన శేఖర్, బాసి పార్వతీశం, సంతోష్ రథో, గెదల తాతయ్య, మళ్ళా వైకుంఠ రావు, రాజగోపాల్ ఆచారి, నందిని, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు టెన్నికాయిట్ జిల్లా జట్ల ఎంపిక

**పలాస, డిసెంబర్ 31(వార్త):** పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జూనియర్ 18 సంవత్సరముల లోపు బాల బాలికలకు జిల్లా జట్లు ఎంపికలు బుధవారం నిర్వహించనున్నామని రాష్ట్ర టెన్నికాయిట్ ట్రెజరర్ టీ తవిటయ్య, జిల్లా టెన్నికాయిట్ అధ్యక్ష కార్యదర్శులు మల్ల సంతోష్ కుమార్, ఎస్వీ జోగారావు తెలియజేశారు. ఎంపికకు వచ్చినవారు పుట్టిన తేదీ ధ్రువపత్రాన్ని తీసుకొని హాజరుకావాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## లాయర్ల విధుల బహిష్కరణ

**పలాస, డిసెంబర్ 31(వార్త):** లాయర్ మృతికి పోలీస్ అధికారుల తీరే కారణమంటూ పలాస కోర్టులో మంగళవారం లాయర్లు విధులు బహిష్కరించారు. గాలివీడులో సీనియర్ లాయర్ సుదర్శన్ రెడ్డిని సిఐ చొక్కా పట్టుకొని ఈడ్చుకెళ్ళడం, అనంతపురం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో స్థానిక సిఐ ఇతర అధికారులు సివిల్ వివాదంలో న్యాయవాది శేషాద్రి పట్ల అప్రజాస్వామ్యంగా ప్రవర్తించడమే కాకుండా సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు వ్యతిరేకంగా ప్రవర్తించి లాయర్ మరణానికి పోలీసులు కారణమయ్యారన్నారు. తక్షణం ఆ పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని పలాస బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఫయాజ్ అహ్మద్, సెక్రటరీ పిండి వెంకటరావు, జాయింట్ సెక్రటరీ జి ఎం ఎస్ అనిల్ రాజు, ట్రజరర్ రవి, సీనియర్ న్యాయవాదులు పి యల్, నారాయణ, తాండ్ర మురళి, ఎల్ ,చంద్రశేఖర్, కొమర దేవరాజు, కె.శ్రీనివాస్, లోకేష్, కృష్ణారావు, ఎల్. వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



## అవినీతి రహిత పాలన..
# కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

* కార్గో ఎయిర్పోర్టును సీదిరి అడ్డుకుంటున్నారు
* ఏడు నెలల్లో 100 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధికి శ్రీకారం
* పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, డిసెంబర్ 31(వార్త):** కార్గో ఎయిర్పోర్ట్ అభివృద్ధి చేస్తామంటే బయట వ్యక్తులు ప్రమేయం ఏంటని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అవినీతి రహిత పాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని, ఆ దిశగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో దూసుకుపోతున్నారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన ఏడు నెలల్లో నియోజకవర్గంలో 100 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, అవినీతి రహిత పాలనకు కేరాఫ్ అడ్రస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిలిచిందని, ఆ దిశగానే పలాస నియోజకవర్గంలో సైతం పాలనను కొనసాగిస్తున్నామన్నారు. ప్రతి చేతికి పని ప్రతి చేనుకు నీరు అందిస్తాం అన్న ఎన్నికల్లో తాము ఇచ్చిన హామీలను గెలిచిన వెంటనే నెరవేర్చుకున్నానని అన్నారు. గత ప్రభుత్వం అసమర్థ పాలన వల్లే అర్హులైన పేదవారికి పథకాలు అందలేదని, కూటమి ప్రభుత్వ హయాంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి పథకాలు అందే విధంగా చేస్తున్నామ న్నారు. గత ఐదు సంవత్సరాలు ఎంపీ నిధులు నియోజకవర్గానికి రానివ్వకుండా చేసి అభివృద్ధికి అప్పలరాజు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న ఎయిర్పోర్ట్కు కొంతమంది రాజకీయ సౌలభ్యం కోసం స్థానికేతరులకు తెచ్చి ధర్నాలు చేయించడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. అభివృద్ధి చేసేటప్పుడు ప్రజల త్యాగఫలమే అభివృద్ధికి నిదర్శనమని ఈ విషయం కొంతమంది నాయకులు తెలుసుకోవాలని కోరారు. ప్రజలకు నష్టం చేసే పని కూటం ప్రభుత్వం చేయబోదని ప్రజల త్యాగఫలమే ప్రాంతాల అభివృద్ధికి నిదర్శనమని అన్నారు. మున్సిపాలిటీలో జేజేఎం పథకం ద్వారా ప్రతి ఇంటికి మంచినీటిని అందిస్తామని నిరుద్యోగ యువతీ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా పని నేర్పించి ఉపాధి పొందే విధంగా చేస్తున్నామని అన్నారు. గిరిజన ప్రాంతాల సైతం ఐటీడీఏ ద్వారా శరవేగం అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.



### భూసమస్యలకు 45 రోజుల్లో పరిష్కారం

వైసీపీ ప్రభుత్వంలో రెవెన్యూ అక్రమాలు విచ్చలవిడిగా జరిగాయని, భూ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, వాటిని పరిష్కరించడానికే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని పెంటిభద్ర, పద్మనాభ పురం కాలనీలో మంగళవారం రెవెన్యూ అధికారుల ఆద్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ సమస్యలపై పిర్యాదు చేసిన 45 రోజుల్లో పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా భూ సమస్యలుంటే రెవెన్యూ సదస్సులులో పిర్యాదు చేసుకుంటే తప్పకుండా న్యాయం జరుగుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ప్రజల నుంచి ఫిర్యాదులను ఎమ్మెల్యే గౌతు శిరీష స్వీకరించారు. కార్యక్రమంలో ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు, లొడగల కామేశ్వరరావు, గాలి కృష్ణారావు, డొక్కరి శంకర్, సవర రాంబాబు, కొండే నర్సింహులు, తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ ఎన్ రామారావు, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ వాయిలపల్లి సునంద, మండల సర్వర్ గిరి, ఆర్ఐ కంచరాన ఖగేశ్వరరావు, రెవిన్యూ అధికారులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ


పలాస, పద్మనాభ పురం కాలనీ, పెదంచల గ్రామంలో మంగళవారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు ఇంటి తలుపు తట్టి పింఛన్లు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు, కుత్తుం లక్ష్మణ్ కుమార్, లొడగల కామేశ్వరరావు, గాలి కృష్ణారావు, డొక్కరి శంకర్, రవిశంకర్ గుప్తా, మున్సిపల్ కమిషనర్ ఎన్ రామారావు, ఎంపిడిఓ వసంత కుమార్, మండల పంచాయతీ విస్తీర్ణాధికారి మెట్ట వైకుంఠ రావు, టిడిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాలభివృద్ధే ధ్యేయం

* ఎమ్మెల్యే మామిడి గోవిందరావు * గ్రామాల్లో సామాజిక పింఛన్ల పంపిణీ

**మెళియపుట్టి, డిసెంబర్ 31 (వార్త):** కూటమి ప్రభుత్వ నేతృత్వంలో గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు సమన్వయంగా వ్యవహరిస్తూ గ్రామాల అభివృద్ధి పరిచే దశగా కృషి చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మెళియాపుట్టి మండలం జాడుపల్లి గ్రామంలో సోమవారం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగస్వామ్యం చేసి లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ప్రజలకు ఏ రకంగా మోసం చేసిందో అందరికీ తెలుసన్నారు. గ్రామంలో అభివృద్ధి పథకాలకు నిధుల కొరకు ఆయా స్థానిక నాయకులు తనతో కలిసి సంప్రదించినట్లయితే నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక ఎంపీటీసీ కదంబల సుజాత, ఎంపీటీసీ ప్రతినిధి డాక్టర్ పైడ్రాజు, మాజీ మండల అధ్యక్షులు ఎస్ మోహన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, మాజీ మండల ఉపాధ్యక్షులు దినకర్, కూటమి నాయకులు పి. చిన్నారావు, కృష్ణారావు, శ్రీధర్, వెంకట్రావు, పరమేశ్వర్ రెడ్డి, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





### అభివృద్ధి, సంక్షేమం.. రెండు కళ్లు

**పాతపట్నం,డిసెంబర్ 31(వార్త):** పాత పట్నం మండలం కొరసవాడ గ్రామంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్తో కలసి ఎన్టీఆర్ భరోసా పింఛన్ను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమమే రెండు కళ్లు లాంటివన్నారు. గత ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను వివరిస్తూ రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు ఇంటి వద్దకే చేరుతాయని, పింఛన్ పెంచి ఒకటో తారీఖు సెలవు దినాలు అయితే ముందు రోజే పంపిణీ చేసిన ఘనత దేశ చరిత్రలోనే ఒక్క చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఎమ్మెల్యే కొనియాడారు అనంతరం స్థానిక ప్రజలు నుంచి వినతులను స్వీకరించారు కార్యక్రమంలో మండల అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

జాతీయ **వార్త**
తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం

## రహదారుల అభివృద్ధే కూటమి లక్ష్యం

**వజ్రపుకొత్తూరు, డిసెంబర్ 31 (వార్త):** పూండిబస్టాండ్ నుండి గోవింద పురం జూనియర్ కాలేజ్ వరకు మరమ్మత్తుల నిమిత్తం 15 లక్షలతో తారు రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి కర్ని రమణ అన్నారు. ఈ రోడ్ కు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే ఎమ్మెల్యేగౌతు శిరీష, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడకు అభినందనలు తెలియజేశారు.



# నారాయణలో..




# నూతన సంబరం

**శ్రీకాకుళం, డిసెంబర్ 31 (వార్త):** శ్రీకాకుళం నగరంలోని నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ బెహరా భాస్కర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు కేక్ కట్ చేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కొత్త సంవత్సరం అందరూ ఆనందగా ఉండాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు.















## 'వేంకటేశ్వర కాలనీ'లో
## నూతన సందడి

**ఆమదాలవలస:** కొత్తరోడ్డులోని వేంకటేశ్వర కాలనీలో మంగళవారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీవాసులు ఒక్కచోటకు చేరి కేక్ కట్ చేశారు. ఒకరికొకరు హ్యాపీ న్యూ ఇయర్ అంటూ చెప్పుకున్నారు.



## ఇచ్ఛాపురం ఇటుకల బట్టీల్లో..
# ఏం జరుగుతోంది?

* ఎక్స్‌లో మానవ హక్కుల కమిషన్‌ని ఆశ్రయించిన వారెవరు
* సీఎం పేషీతో సహా ఎందుకు స్పందించారు
* ఒడిశా అమాయక గిరిజనుల జీవితాలతో చెలగాటమాడుతోంది ఎవరు
* 32 బట్టీలు ఉన్నా స్థానికులకి ఎందుకు ఉపాధి ఇవ్వడం లేదు
* వాతావరణం కాలుష్యాన్ని కారకులు ఎవరు
* పంటలు పండే భూమిని నాశనం చేస్తుంది ఎవరు
* సొంత జిల్లాలో కాకుండా ఇటుకలు వ్యాపారం ఇక్కడే ఎందుకు
* ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా మా చుట్టలే అని ఎందుకు చెబుతున్నారు
* వైస్సార్సీపీ అధికారంలో ఉంటే నెల్లూరు పెద్దారెడ్డి మా మామ
* కూటమి ఉంటే మనదే ఇదంతా అంటున్నారు
* అధికారులు వారితో కుమ్మక్కయ్యారా?
* త్వరలో జాతీయ వార్తలో రోజుకో కథనం

## నూతన సంవత్సర వేడుకలు
# ప్రశాంతంగా చేసుకోండి

**శ్రీకాకుళం క్రైం, డిసెంబర్ 31 (వార్త):** నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని శ్రీకాకుళం రెండో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఈశ్వరరావు తెలిపారు.



మైనర్‌లకు వాహనా లను తల్లిదండ్రులు ఇవ్వవద్దని కోరారు. ప్రతి కూడలి వద్ద స్పెషల్ డ్రైవ్ చేపట్టి మద్యం తాగి వాహనాలపై తిరిగే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలపై ఎవరైనా ఈవ్ టీజింగ్ చేస్తే చర్యలు చేపడతామన్నారు. మద్యం దుకాణాలు రెస్టారెంట్లు బార్లు హొటల్లో కు ఎటువంటి అనుమతులు లేవని, అసాంఘిక కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎస్సై సంతోష్ పాల్గొన్నారు.

## హెల్మెట్ ధారణ తప్పనిసరి

**శ్రీకాకుళం క్రైం, డిసెంబర్ 31(వార్త):** ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని దీన్ని తప్పకుండా పాటించాలని లేదంటే కేసులు నమోదు చేస్తామని శ్రీకాకుళం ట్రాఫిక్ సీఐ నాగరాజు అన్నారు. మంగళవారం శ్రీకాకుళం పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద పలు వాహనాలను తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్లపై ప్రయాణించేటప్పుడు కచ్చితంగా లైసెన్స్ కలిగి ఉండాలని ట్రిపుల్ రైడ్ లేకుండా జాగ్రత్త పాటించాలని, విద్యార్థి దశ నుంచి అవగాహన సదస్సులు ప్రతి కూడల్లు వద్ద తనిఖీలు ముమ్మరం చేశామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా హెల్మెట్ ధరించకపోవడమే మృత్యువాత పడుతున్నారన్నారు. హెల్మెట్ ధరిస్తే ప్రాణాలు కాపాడుకోవచ్చని చెప్పారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని అన్ని లైసెన్సులతో వాహనాలు నడపాలని సూచించారు హెడ్ కానిస్టేబుల్ పున్నయ్య కానిస్టేబుల్ దుర్గారావు సిబ్బంది పాల్గొన్నారు.



# రహదారి నిబంధనలు పాటించండి

* జోగారావు కుటుంబం నిర్ణయం ఆదర్శం
* కాశీబుగ్గ రూరల్ సీఐ తిరుపతిరావు

**మందస, డిసెంబరు 31(వార్త):** వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరూ రహదారి నిబంధనలను తప్పక పాటించాలని కాశీబుగ్గరూరల్ సీఐ ఎం.తిరుపతి రావు కోరారు. మందస మండలంలోని పితాతొళి జంక్షన్ నుంచి మందస పట్టణం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన చోదకులు తప్పక హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనాలపై ప్రయాణం చేసేటప్పుడు నిబంధనలను తప్పక పాటించాలన్నారు. హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. మైనర్లుకు వారి తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వవద్దన్నారు. అతివేగం ప్రాణహాని కల్పిస్తుందని, కేవలం నిబంధనల ప్రకారమే వాహనాలను నడపాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకోక తప్పదని, ప్రస్తుత నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగు




తుందన్నారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. మందస బస్టాండ్లో లో మానవహారం నిర్మించి, కొంకి జోగారావు కుటుంబం చేసిన అవయవదానాన్ని ప్రశంసించారు. జోగారావు మరణించలేదని, మరో నలుగురి జీవం పోశాడన్నారు. అమర్ రహే జోగారావు.. జోహర్ జోగారావు అంటూ నినాదాలు చేశారు. జోగారావు మరణం కూడా రోడ్డు ప్రమాదమేనని గుర్తు చేశారు.కార్యక్రమంలో ఏఎస్ఐ నీలంకంఠం, కానిస్టేబుళ్లు కె.ఢిల్లేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963763761, 9160000247, RNI/APTEL:2023/87546